BHARATH SAMACHAR DIGITAL

6, అక్టోబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

నిర్మల్ జిల్లా బిజెపి కార్యదర్శిగా పుస్పూర్ నర్సారెడ్డి



భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: భారతీయ జనతా పార్టీ జిల్లా బిజెపి కార్యదర్శిగా నిర్మల్ రూరల్ మండలం కొట్ల (కే) గ్రామానికి చెందిన పుస్పూర్ నర్సారెడ్డిని నియమించినట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తెలిపారు. పార్టీ కోసం నర్సారెడ్డి చేసిన కృషి, అంకిత భావం, సేవ ధోరణిని గుర్తించి ఆయనను నియమించినట్లు తెలిపారు. ఇటీవల నిర్మల్ అసెంబ్లీ ఎన్నికల్లో కొట్ల (కె) గ్రామ పోలింగ్ బూత్ టాప్ వచ్చిందని కొనియాడారు. తనపై ఉంచిన నమ్మకానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ సిద్ధాంతాల విస్తరణకు, ప్రజల సేవకు మరింత కృషి చేస్తానని నర్సారెడ్డి పేర్కొన్నారు.

© 2025 Bharath Samachar